ప్రజల చేతిలో

www.ayudamdaily.com

# ఆయుధం

The Common People's Voice

ఆదివారం | ఆగస్టు 02, 2026 | సంపుటి : 7 | సంచిక : 56 | పేజీలు : 2

## ఆపరేషన్ ముస్కాన్

### 314 మంది చిన్నారులకు విముక్తి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత




2 లో

# ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

### - వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు

**హైదరాబాద్, ఆయుధం:** హైడ్రా పునరుద్ధరించిన ఉప్పల్ నల్ల చెరువు జలకళను సంతరించుకుంది.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ నల్లచెరువు వరద నీరుతో నిండింది. భారీ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురికి కూపంగా మారిన ఈ చెరువును హైడ్రా పునరుద్ధరిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ క్రమంలో వర్షాలు పడినప్పుడు వరద నీరు చెరువులోకి చేరేలా.. తక్కువ మొత్తంలో పారే మురుగు నీరు బైపాస్ చేసిన కాలువలోంచి బయటకు పోయేలా కాలువలను హైడ్రా అభివృద్ధి చేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువున ఉన్న ప్రాంతాలు నీట మునగకుండా వరదనీరు నల్లచెరువుకు చేరింది. ఉప్పల్ నల్లచెరువులో 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి 70 ఎకరాల వరకు విస్తరించిన విషయం విదితమే. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తోంది.

**- ఇన్లెట్లు, ఔట్లెట్లు అభివృద్ధితో..**

ఉప్పల్ నల్ల చెరువుకు ఎగువున ఉన్న నాచారం చెరువుతో పాటు పరిసరప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరేలా రెండు ఇన్లెట్లను హైడ్రా అభివృద్ధి చేసింది. అలాగే చెరువు నిండిన తర్వాత వరద నీరు సాఫీగా మూసీకి చేరేలా ఔట్లెట్ను కూడా తీర్చిదిద్దింది. నీటి నిల్వకే పరిమితం కాకుండా, ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదం కల్పించేలా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, పటిష్టమైన మెయిన్ బండ్, పిల్లల కోసం ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ప్రశాంతంగా గడిపే ఆహ్లాదకరమైన ప్రదేశంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దుతున్నారు. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమైన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మూడు చెరువులు ప్రజలకు అంకితం కాగా, అదే తరహాలో ఉప్పల్ నల్లచెరువు కూడా త్వరలో నగరానికి మరో అందమైన జలవనరుగా మారనుంది.





## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- 6,307 మంది చిన్నారులను కాపాడిన పోలీసులు

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు.

– హైదరాబాద్, ఆయుధం



## సీఎంను కలిసిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆయుధం:** గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు గతంలో మంజూరైన పర్యావరణ అనుమతులను కొనసాగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ, అభిషేక్ సింఘ్వి లాంటి మంచి న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టులో న్యాయపరంగా సమర్థవంతంగా పోరాడిన ఫలితంగానే ఈ తీర్పు వచ్చిందన్నారు. గౌరవెల్లి, పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు ఈ తీర్పు కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయని, రైతులకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇవి ఎంతో దోహదపడతాయని మంత్రి తెలిపారు. తెలంగాణ హక్కులను పరిరక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చొరవ, ప్రభుత్వం చేసిన న్యాయపోరాటం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన 19వ ఇన్‌స్టాలేషన్ వేడుక

**వరంగల్, ఆయుధం:** లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతన 19వ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ డా. కె. చంద్రశేఖర్ ఆర్య హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. డిస్టింగ్విష్డ్ గెస్టులుగా లయన్ పొట్లపల్లి శ్రీనివాస్ రావు, లయన్ ముచ్చ రాజిరెడ్డి, లయన్ డా. కె. సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇన్‌స్టాలేషన్ అధికారులుగా లయన్ రేవూరి రమణ రెడ్డి, లయన్ పబ్బ చంద్రమోహన్ వ్యవహరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా లయన్ పాము శ్రీనివాస్, లయన్ చొప్పరి సోమయ్య, లయన్ అంకల ధర్మరాజు, లయన్ వంగరి సూర్యనారాయణ, లయన్ డి. ప్రవీణ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ కమిటీ చైర్మన్‌గా లయన్ అడెపు రవీందర్, కోచైర్మన్‌గా లయన్ పోరండ్ల రత్నాకర్ కార్యక్రమాన్ని సమన్వయం చేసి సభను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి నూతన అధ్యక్షుడిగా లయన్ సింగారం శ్రీకర్, కార్యదర్శిగా లయన్ కె.సి. రాజు, ఖజానాదారుగా లయన్ ఎం. ఇలేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన సభ్యులుగా మొహమ్మద్ హఫీజ్ ఖాన్, సింగారపు చంద్రశేఖర్, పాక వేణు, పూస వినయ్, ఎ. చిరంజీవి, బగ్గి రాజు లయన్స్ క్లబ్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లయన్ సింగారం శ్రీకర్ మాట్లాడుతూ, "ఈ ఏడాది పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ పోతనకు మరింత మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తాను" అని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.






## బాధిత కుటుంబానికి 3.16 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, ఆయుధం; వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ జూలైవాడకు చెందిన నేరెళ్ల నవీన్ - ప్రియాంక దంపతుల కుమారుడు నేరెళ్ల శ్రేయాన్ భార్గవ్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడిన ఘటనపై స్పందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి, బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.3,16,000ల ఆర్థిక సాయాన్ని మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బాధిత కుటుంబాన్ని వారి నివాసంలో పరామర్శించి, రూ.3.16 లక్షల ఆర్థిక సాయం చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్, డివిజన్ ఇంచార్జ్ కౌటిల్ రెడ్డి, నాయకులు మానస రామ్ ప్రసాద్, నేపాల్ రెడ్డి, రాజ్ కుమార్, విద్యుత్ శాఖ డీఈ సాంబారెడ్డి పాల్గొన్నారు.



## నామినేటెడ్ పోస్టుల భర్తీ షురూ

- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

– హైదరాబాద్, ఆయుధం



## సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్
- వెంకట్రామ థియేటర్ జంక్షన్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం
- విద్యార్థి లోకానికి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

2 లో





## పెద్ది కుటుంబానికి పరామర్శ

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరమపదించగా, శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య నల్లబెల్లిలోని వారి నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజాధనం లూటి చేస్తున్న రైస్ మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**హనుమకొండ, ఆయుధం :** హనుమకొండ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించి రైతుల దగ్గర నుంచి కనీస మద్దతు ధరకు సేకరించిన వరి ధాన్యాన్ని కొంతమంది రైస్ మిల్లుల యజమానులు వారికి ఉన్న పలుకుబడిని ఆసరా చేసుకుని నొక్కేస్తున్నారని, తక్షణమే జిల్లాలో ఉన్న అన్ని మిల్లులపై విజిలెన్స్ అధికారుల చేత రైడింగ్స్ జరిపించి వరి ధాన్యం నిలువలను , మిల్లు యాజమాన్యం నొక్కేసిన ధాన్యం వివరాలను ప్రజల ముందు ఉంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా సమితి కార్యదర్శి కర్రె బిక్షపతి జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. శనివారం పార్టీ జిల్లా నాయకుల బృందంతో వెళ్లి అడిషనల్ కలెక్టర్ రవిని కలిసి సమస్య తీవ్రతను విన్నవించారు. జిల్లాలో 2025 26 ఖరీఫ్ సీజన్ లో 60 రైస్ మిల్లులు 46వేల 50 మెట్రిక్ టన్నుల విలువైన వరి ధాన్యం సిఎంఆర్ బకాయి ఉన్నారని, రబీ సీజన్లో 45 మిల్లులు 10,6336 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పెండింగ్ లో ఉందని, ఖరీఫ్లో 31 శాతం, రబీ లో 62 శాతం సీఎంఆర్ బకాయి మిల్లుల్లో ఉందని, ఈ పెండింగ్ బకాయిగా ఉన్న సీఎంఆర్ విలువ సుమారు 360 కోట్లు చేస్తుందని, ఇంత పెద్ద మొత్తంలో జిల్లాలో మిల్లులు ప్రభుత్వానికి అన్యాయం చేస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తున్నట్టు అని ఈ సందర్భంగా కర్రె బిక్షపతి జిల్లా అధికారులను ప్రశ్నించారు. తక్షణమే బకాయి ఉన్న మిల్లులన్నింటిని తనిఖీ చేసి రికవరీ చేయాలని, వరి ధాన్యాన్ని అమ్ముకున్న నెల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అమ్ముకున్న ధాన్యానికి ఖరీదు కట్టి వసూలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతాంగం వచ్చీరాని కాలంతో అవస్థలు పడుతూ తక్కువ దిగుబడితో అప్పుల పాలవుతుండగా తరుగు పేరుతోకొంత, సమయానికి డబ్బులు రాకపోవడం వల్ల మరికొంత ఇలా రకరకాలుగా మోసపోతూనే ఉన్నారని, ప్రభుత్వం కూడా ఈ ప్రజల సొమ్మును మిల్లర్లు తింటుంటే చూస్తూ ఎలా ఊరుకుంటుందని విమర్శించారు. రాబోయే వారం రోజుల్లో జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు బకాయిపడ్డ మొత్తం ధాన్యాన్ని సంబంధించిన వివరాలను ప్రజల ముందు ఉంచాలని లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల్ని రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ వాస్తవంగా జిల్లాలో నీ మిల్లుల అవకతవకలు జరుగుతున్నాయని, శీఘ్రగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంట పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకటరాజం, జిల్లా సమితి సభ్యులు వేల్పుల సారంగపాణి, నాయకులు ఆలకుంట మల్లయ్య, నోముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.